**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**
**వ్యవసాయ ఆర్థిక శాస్త్ర శాఖ**
**వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

☎: 040 - 24014573/20025052, ✆ 09989625201, Email: mipi.pjtsau@gmail.com

******

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల, హైదరాబాద్, వ్యవసాయ ఆర్థిక విభాగం అద్వర్యంలో నడుస్తున్న నేషనల్ ప్రాజెక్ట్ ఆన్ మార్కెట్ ఇంటెలిజెన్స్ (NPMI) ప్రాజెక్టు వారు వివిధ రకముల పంటల ధరలను అంచన వేయుటకు రాష్ట్ర ప్రధాన మార్కెట్ల నుండి 12 సం!! ల నెలవారి మోడల్ ధరలు తీసుకొని విశ్లేషణ చేసినారు. ఈ విశ్లేషణ పలితాలు మరియు మార్కెట్ సర్వేలను అనుసరించి రబి పంట కోత సమయంలో ధర ఏవిధంగా ఉండునో అంచనా వేసినారు, దానిని అనుసరించి:

**మొక్కజొన్న :-** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో ముఖ్యంగా కరీంనగర్, మహబుబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, గుంటూరు, వరంగల్ మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో పండుతుంది. ఈ సంవత్సరం రబి సీజన్‌కు గాను ఆంధ్రప్రదేశ్‌లో 2.01 లక్షల హెక్టార్లు మరియు తెలంగాణలో 1.52 లక్షల హెక్టార్లలో నాట్లు వేసినారు. మొక్కజొన్న యొక్క ధర ముఖ్యంగా కోళదాన డిమాండ్, వర్షపాతం, ఉత్పత్తి మరియు ఎగుమతుల మీద ఆదారపడి ఉంటుంది. ఈ సంవత్సరము రబి పంట కోత సమయంలో ధర క్వింటాలుకు గాను 1250 - 1400 వరకు ఉండునని అంచనా వేయడం జరిగింది.

**వేరుశనగ:-** ఈ సంవత్సరం రబి సీజన్‌కు గాను ఆంధ్రప్రదేశ్‌లో 1.06 లక్షల హెక్టార్లు మరియు తెలంగాణలో 1.70 లక్షల హెక్టార్లలో నాట్లు వేసినారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వేరుశనగ ధర ఎక్కువగా ఉండవచ్చును. ఈ సంవత్సరము రబి పంట కోత సమయంలో వేరుశనగ ధర క్వీటాలుకు రూ.3900 - 4500 వరకు ఉండవచ్చును అని అంచనా వేయడం జరిగినది.

**మిరపకాయ:-** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో ముఖ్యంగా గుంటూరు, వరంగల్, ఖమ్మం, కృష్ణ మరియు ప్రకాశం జిల్లాలో పండుతుంది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు గాను ఆంధ్రప్రదేశ్‌లో 1.09 లక్షల హెక్టార్లు మరియు తెలంగాణలో 0.58 లక్షల హెక్టార్లలో నాట్లు వేసినారు. రబి సీజన్‌కు గాను ఆంధ్రప్రదేశ్‌లో 0.21 లక్షల హెక్టార్లు మరియు తెలంగాణలో 0.24 లక్షల హెక్టార్లలో నాట్లు వేసినారు ఈ సంవత్సరము అంతర్జాతీయంగా డిమాండ్ ఎక్కువగా ఉన్నందున ధర ఎక్కువగా ఉండవచ్చును. ఈ సంవత్సరము రబి పంట కోత సమయంలో మిరపకాయు ధర క్వింటాలుకు రూ.7800 - 8600 వరకు ఉండవచ్చును అని అంచనా వేయడం జరిగినది.

**శనగ:-** ఈ సంవత్సరం రబి సీజన్‌కు గాను ఆంధ్రప్రదేశ్‌లో 5.04 లక్షల హెక్టార్లు మరియు తెలంగాణలో 1.58 లక్షల హెక్టార్లలో నాట్లు వేసినారు. ఈ సంవత్సరము రబి పంట కోత సమయంలో శనగ ధర క్వీటాలుకు రూ.2800 - 3200 వరకు ఉండవచ్చును అని అంచనా వేయడం జరిగినది.

**గమనిక :** ప్రస్తుతం పెరుగొన్న ధరలు పంట రకం మరియు వాటి యొక్క నాన్యతను బట్టి భవిష్యత్తులో మారె అవకాశం ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లు మరియు ఎగుమతులు-దిగుమతుల వంటి కారకాల ప్రభావం ఉండె అవకాశం ఉంది.
ఈ సుచనలు గత డెటా మరియు గణాంకాల నమునాలను విశ్లేషించిన ఆధారంగా చేయబడినవి. కావున భవిషతులో పంట ధర ల మార్పునకు సెంటర్ ఏవిధమైన బాధ్యత వహించదు.

* * * * * * * *